పలు చోట్ల నేడు విద్యుత్ సరఫరా బంద్

కాప్రా, మే 22: సైనిక్‌పురి సబ్‌స్టేషన్ 11కేవీ రుక్మిణిపురి ఫీడర్, 11కేవీ కుషాయిగూడ ఫీడర్ పరిధిలో విద్యుత్‌లైన్లలో మరమ్మతులు, చెట్లకొమ్మల నరికివేత కారణంగా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30గంటలవరకు శ్రీనివాసనగర్, అరుల్‌కాలనీ, లక్ష్మీపురం, బృందావన్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ నరేందర్ తెలిపారు. అలాగే 11కేవీ శ్రీరాంనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటలవరకు శ్రీనివాసనగర్, గాంధీనగర్, శ్రీరాంనగర్, ఆదిత్యనగర్, లక్ష్మీ ఎంక్లేవ్, బాలాజీ ఎంక్లేవ్ కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ వివరించారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మౌలాలి పరిధిలో..

మౌలాలి సబ్‌స్టేషన్ 11కేవీ కృష్ణానగర్ (హెచ్‌సీఎల్)ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటలవరకు కృష్ణానగర్, మంగాపురం, వెంకటేశ్వరస్వామి టెంపుల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వెంకట్‌రెడ్డి తెలిపారు. అలాగే 11కేవీ కృష్ణానగర్ ఫీడర్ పరిధిలోని మోడీ అపార్ట్‌మెంట్స్, కృష్ణానగర్ రోడ్ నంబర్ 10,11, త్రినేత్ర బార్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటలవరకు విద్యుత్ సరఫరా ఉండదు.

నాగారం, దమ్మాయిగూడలో..

మేడ్చల్ నాగారం 11 కేవీ సాయిబాబా టెంపుల్ ఫీడర్ పరిధిలోని కాలనీలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 వరకు,11కేవీ సత్యనారాయణ కాలనీ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు,అలాగే దమ్మాయిగూడ 11కేవీ బ్యాంక్ కాలనీ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1 వరకు, 11 కేవీ భావన రుషీ. ఫీడర్ పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ ఉండదని ఏఈలు కామేశ్వర్‌రావు, శ్రీనివాస్ చెప్పారు.

ఘణాపూర్‌లోని సబ్ స్టేషన్‌లో...

ఘట్‌కేసర్: ఘణాపూర్‌లోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 1గంట వరకు అంకుశాపూర్,సంస్కృతి టౌన్‌షిప్ లోని 33బై11కేవీ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్,ఆర్‌జికె కాలనీ, అన్నోజిగూడ,లక్ష్మీనర్సింహకాలని,ఏదులాబాద్,అంకుశాపూర్,మాదారం,చందుపట్లగూడ, ఎన్ఎఫ్‌సీనగర్,బొక్కోనిగూడ,మర్పల్లిగూడ,కొత్తగూడెం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్ని ఏడీఈ బి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

కీసర సబ్ స్టేషన్ పరిధిలో..

కీసర: మండల పరిధి చీర్యాల్ 11కేవీ లక్ష్మీనగర్ ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 11నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు సాయినగర్‌కాలనీ, వికలాంగుల కాలనీ, వీఆర్‌ఆర్ హోమ్స్, సాయి కాలనీ ఔటర్ రింగ్ రోడ్డు వరకు , యాద్గార్‌పల్లిలోని 11కేవీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3నుంచి సాయంత్రం 5గంటల వరకు యాద్గార్‌పల్లి గ్రామంతో పాటు ఓఆర్‌ఆర్ శామీర్‌పేట్, గోశాల కీసర సెక్షన్ వరకు విద్యుత్‌ను నిలిపివేస్తున్నామని ఏఈ మురళీకృష్ణ తెలిపారు.

మేడిపల్లి పరిధిలో..

పీర్జాదిగూడ: పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరధి మేడిపల్లి పరిధి కెనరానగర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు బుద్ధానగర్, మల్లికార్జున్ నగర్ కాలనీలతో పాటు సాయంత్రం 3 నుంచి 4.30 వరకు మేడిపల్లి వరంగల్ రహదారిలో విద్యుత్‌ను నిలిపి వేస్తున్నట్లు మేడిపల్లి విద్యుత్ ఏఈ హరినాథ్ తెలిపారు.

గ్రీన్‌హిల్స్ ఫీడర్ పరిధలో..

ఉప్పల్:11 కేవీ గ్రీన్‌హిల్స్ ఫీడర్ పరిధలోని గ్రీన్‌హిల్స్, బృందావన్‌కాలనీ, వసంత్‌విహార్‌కాలనీ, వీవీనగర్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు,అదేవిధంగా 11 కేవీ ఐఎస్ఐ ఫీడర్ పరిధిలోని జేఎస్ఎన్‌కాలనీ,వీవీనగర్, గాంధీగిరిజనబస్తీ, రవీంద్రనగర్‌కాలనీ రోడ్డు నం 6 నుం చి 27 ప్రాంతాల్లో మధ్యాహ్నం 12.45 నుంచి మధ్యాహ్నం 2.15 గంటల వరకు,సైంటిస్టుకాలనీ ఫీడర్ పరిధిలోని సైంటిస్టుకాలనీ, జహీర్‌కాలనీ, సాయిఎన్‌క్లేవ్‌లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ ,ఎన్‌జీఆర్ఐ ఫీడర్ పరిధిలోని ఎన్‌జీఆర్ఐ ఆఫీస్, ఐఐసీటీ క్వాటర్స్, సీసీఎంబీ క్వాటర్స్‌లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ ఉండదని హబ్సిగూడ ఏఈ రాంరెడ్డి తెలిపారు.

ఉప్పల్ పరిధిలో...

11 కేవీ ఆర్టీఏ ఫీడర్ పరిధిలోని సర్వే ఆఫ్ ఇండియా, కేవీ స్కూల్-1, వెంకటేశ్వరకాలనీ, రాజనగర్, ఉప్పల్ మెట్రోలేన్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు, సరస్వతికాలనీ ఫీడర్ పరిధిలోని సరస్వతికాలనీ, ఎస్వీఎంహోటల్ లేన్, నాగోల్ మెట్రోస్టేషన్‌లేన్, ఆర్టీఏ ఆఫీస్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ ఉండదని ఉప్పల్ భగాయత్ ఏఈ కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

వెంకటేశ్వరటెంపుల్ ఫీడర్ పరిధిలో...

ఉప్పల్‌లోని వేంకటేశ్వరటెంపుల్ ఫీడర్ పరిధిలోని టెంపుల్‌లేన్, సెవెన్‌హిల్స్‌కాలనీ, పద్మావతికాలనీ, వెంకటేశ్వరకాలనీ, ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు,స్వరూప్‌నగర్ ఫీడర్ పరిధిలోని సౌత్‌స్వరూప్‌నగర్, కేకేఆర్‌గార్డెన్‌లేన్, గాంధీనగర్, అంబేద్కర్‌నగర్ ప్రాంతాలలో మధ్యాహ్నం 1.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు,రాఘవేంద్రనగర్ ఫీడర్ పరిధిలోని శ్రీగిరికాలనీ, సాయిరాంనగర్, బీరప్పగడ్డ, బ్యాంక్‌కాలనీ, ధర్మపురికాలనీ, ప్రశాంత్‌నగర్, రాఘవేంద్రనగర్‌కాలనీ, ఈస్ట్‌కల్యాణపురి ప్రాంతాలలో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ సెక్షన్ ఏఈ నిఖిల్ పేర్కొన్నారు.

రామంతాపూర్‌లో....

11 కేవీ పీఎస్‌కాలనీ ఫీడర్ పరిధిలోని పీఎస్‌కాలనీ, మధురానగర్, శ్రీనివాసపురం స్ట్రీట్ నెం-1 ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు,11 కేవీ రాఘవేంద్రస్వామి టెంపుల్ ఫీడర్ పరిధిలోని గణేశ్‌నగర్, దూరదర్శన్ ఎదురుగా ప్రధాన రహదారి, రాఘవేంద్రస్వామి టెంపుల్ ఏరియా, పీఎస్‌కాలనీ కొంత ప్రాంతంలో మధ్యాహ్నం 1 నుంచి 2.30 గంటల వరకు,11 కేవీ మధురానగర్ ఫీడర్ పరిధిలోని ఆర్టీసీకాలనీ, గోఖలేనగర్, రాం శంకర్‌నగర్, ఎండోమెంట్‌కాలనీ, ఆర్టీసీకాలనీ ఈసేవా ప్రాంతాల్లో మధ్యా హ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రామంతాపూర్ ఏఈ రాములు పేర్కొన్నారు.

మల్కాజిగిరి సర్కిల్‌పరిధిలో..

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ బీఎస్ నగర్, శివపురి, ఆఫీసర్స్ కాలనీ పరిధిలో చెట్ల కొమ్మలు కొడుతున్న కారణంగా గురువారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11నుంచి 12.30గంటల వరకు రాజీవ్ గాంధీ నగర్, విష్ణుపురి ఎక్స్‌టెన్షన్, విమాలాదేవినగర్ శివపురి కాలనీలు. మధ్యాహ్నం 3నుంచి 4.30గంటల వరకు శివపురికాలనీ, విష్ణుపురం, నల్లపోచమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలు, వాజ్‌పేయినగర్, ఆఫీసర్స్‌కాలనీ, హిల్‌కాలనీ, సమతానగర్ కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదు.

గుండ్లపోచంపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ..

మేడ్చల్: గుండ్లపోచంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ నైబర్‌హుడ్ ఫీడర్ పరిధిలో ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు లక్ష్మీనగర్ కాలనీ, పూర్జిత విల్లాస్, మాణిక్‌రెడ్డి నగర్, ఎస్ఎల్ఆర్ కాలనీ, నైబర్‌హుడ్ విల్లాస్, ఏజీ కాలనీ తదితర ప్రాంతాలకు, అలాగే 11కేవీ ఐడీఏ గణపతి, రావల్‌కోల్ ఫీడర్ పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాలో ఉండదని ఏఈ వెంకట్ గౌడ్,రూరల్ ఏఈ తెలిపారు.

దేవరయాంజాల్ పరిధిలో..

శామీర్‌పేట: 33-11కేవీ దేవరయాంజాల్ పరిధిలోని 11కేవీ పోతాయిపల్లి, 11కేవీ డీఎంసీ పరిధిలో పోతాయిపల్లి, దేవరయాంజాల్, నమస్తే తెలంగాణ ఇండస్ట్రీ ప్రాంతాలకు గురువారం ఉదయం 8 నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ ఉండదని ఏఈ రమేశ్ తెలిపారు.

చర్లపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో..

చర్లపల్లి: చర్లపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ జేఎన్ఎన్‌యూఆర్ం ఫీడర్ పరిధిలో ని ఈసీనగర్, మింట్ కాలనీ, మహాలక్ష్మినగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు, అలాగే 11కేవీ పెద్ద చర్లపల్లి పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ, పుక్కట్‌నగర్, వెంకట్‌రెడ్డినగర్, మధుసూదన్‌రెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ రవీందర్ తెలిపారు.

చెన్నాపురం ఫీడర్‌లో ..

జవహర్‌నగర్:11కేవీ చెన్నాపురం ఫీడర్‌లోని సీఆర్‌పీఎఫ్, మల్లెలగూడ, అరుంధతినగర్, ఫారూక్‌బస్తీ, ఫారానగర్, మల్కారం, డంపింగ్‌యార్డ్, పుల్లయ్య క్రషర్, గోశాల ప్రాంతాల్లో ఉదయం 10నుంచి 12 గంటల వరకు, లక్ష్మీనర్సింహ స్వామి ఫీడర్ పరిధిలోని చెన్నాపురం, లక్ష్మీనగర్‌కట్ట, నెహ్రూనగర్, శివనగర్, జయశంకర్ కాలనీ, ప్రాసీకాలనీ, మదర్‌థెరిస్సాకాలనీ, శాంతినగర్, బీరప్పగడ్డ, వీరభద్రకాలనీ, ఆదర్స్‌నగర్, వికలాంగుల కాలనీల్లో మధ్యాహ్నం 3 నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎర్రన్న తెలిపారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం..



సర్ఫన్ సబేర్‌కు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మే 22: పేదలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందజేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బోయిన్‌పల్లిలోని క్యాంప్ ఆఫీస్‌లో బుధవారం మల్కాజిగిరి డివిజన్ కృకాపాంప్లెక్స్‌కు చెందిన సర్ఫన్ సబేర్ సీఎంఆర్ఎఫ్ నుంచి వారి చికిత్స కోసం రూ.1.50లక్షలు మంజూరు కాగా ఆ పత్రాలను ఎమ్మెల్యే వారికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, జేఏసీ వెంకన్న, రాముయాదవ్, వెంకటేష్‌యాదవ్, శ్రీకాంత్, మణిరత్నం, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తేనె లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు

ఉప్పల్, మే 22: ఉప్పల్ బీరప్పగడ్డలోని తేనె లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం కల్పించారు. కల్యాణం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఆనంద్, శ్రీనివాస్, సామల నాగరాజు, మాడిషెట్టి సత్యనారాయణ,ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పాలీసెట్‌కు సర్వం సిద్ధం

మేడ్చల్, మే 22: రాష్ట్ర వ్యాప్తంగా పాలీసెట్ శుక్రవారం జరుగనుందని మేడ్చల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అరుంధతి తెలిపారు. మూడేండ్ల ఇంజినీరింగ్ నాన్ ఇంజినీరింగ్ డిప్లామా కోర్సులతో పాటు వ్యవసాయ, వెటర్నరీ డిప్లోమా కోర్సుల్లో ప్రవేశానికి పాలీసెట్ జరుగుతుందన్నారు. పరీక్ష నిర్వహణకు మేడ్చల్ పట్టణంలో 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ఎన్ఎస్ఆర్, స్ఫూర్తి జూనియర్ కళాశాలలు, ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్, ప్రభుత్వ ఐటీఐ, హైటెక్ వ్యాలీ, హైటెక్ మోడ్రన్ పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులకు గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. హాల్ టికెట్‌పై ఫొటో ప్రింట్ కాకపోతే పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆధార్‌కార్డు తెచ్చుకోవాలని ఆమె సూచించారు.

భవన్స్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

నేరేడ్‌మెట్,మే 22: భవన్స్ వివేకానంద కళాశాలలో అండర్ గ్రాడ్యుయేషన్స్ కోసం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని భవన్స్ వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జీఎస్‌వీఆర్‌కె. చౌదరి తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2024-25 అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సుల అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్ సర్వీసెస్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఈనెల 27 చివరిరోజు అని తెలిపారు. అడ్మిషన్ల కోసం కళాశాల వెబ్‌సైట్ www.bhavan svc.ac.inలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

అధికారులు విధుల్లో అలసత్వం ప్రదర్శించొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి

జవహర్‌నగర్, మే 22: వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పాత ఇండ్లను గుర్తించాలని, లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు ఇండ్లల్లోకి చేరకుండా కాల్వ వెంబడి వెళ్లేలా పనుల్లో వేగం పెంచాలని జవహర్‌నగర్ కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి సూచించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన బుధవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అధికారులు విధుల్లో అలసత్వం ప్రదర్శించరాదని, ఇంటి పన్నులు సక్రమంగా వసూలు చేయాలని హెచ్చరించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు సత్వర పనులు అయ్యే విధంగా కృషి చేయాలని, ప్రజాపాలనలో మెరుగైన సేవలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ మాధవచారి, ఏఈ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీదేవీ, ఎల్లమ్మ, రజిని, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయి, తిరుపతి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, మే 22 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారంలోని రాఘవేంద్రనగర్‌లో రూ.10 లక్షలతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో పనులకు నిధులు మంజూరు చేసిన కాంట్రాక్టర్ చేయకపోవడంతో జలమండలి ద్వారా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. డ్రైనేజీ పనులు పూర్తిచేసి, సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేసేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్, డివిజన్ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి, వేముల మారయ్య, ప్రీతిరెడ్డి, రాజబాబు, పెంటయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

నూతన నియామకం

కీసర, మే 22: కీసర మండల మహాపడిపూజ నిర్వహణ కమిటీ అధ్యక్షులుగా గుండ్లపల్లి గౌరిశంకర్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం కీసర మండలం చీర్యాల్ శ్రీ మల్లికార్జున భ్రమరాంబిక ఆలయంలో ఈ సంవత్సరం వచ్చే నవంబర్ 30వ తేదీన జరిగే 18పడుల మహాపడిపూజ కోసం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న అయ్యప్ప గురుస్వాములందరు కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని మహాపడిపూజ నిర్వహణ కమిటీ అధ్యక్షులుగా గుండ్లపల్లి గౌరిశంకర్ గౌడ్‌ను ఎన్నుకున్నారు.

నాణ్యమైన ఇంటర్ విద్యకోసం
చక్కటి వాతావరణంలో క్రమశిక్షణకు మారు పేరైన
నల్లమల్లారెడ్డి జూనియర్ కాలేజ్ లో
BiPC | M.P.C | M.E.C | C.E.C లో
చేరండి, మీ పిల్లలను చేర్పించండి
విశాలమైన భవనంలో చక్కటి క్లాస్‌రూమ్స్,ల్యాబ్స్,లైబ్రరి,ప్లేగ్రౌండ్స్
IIT / NEET / JEE మరియు EAPCET ల్లో కోచింగ్
డే-కం-రెసిడెన్షియల్
బాల బాలికలకు వేర్వేరు హాస్టళ్లు
ఘట్‌కేసర్ మరియు ఉప్పల్ ప్రాంతాలకు బస్ సౌకర్యం కలదు
WHY WHAT HOW
NALLA MALLA REDDY JUNIOR COLLEGE
DIVYANAGAR College Code : 59369
Near Narapally at 16th KM from Hyderabad to Warangal Highway
Call: 8497999904/05, 9133377095/96

సెల్‌ఫోన్ దొంగల ముఠా అరెస్ట్

సిటీబ్యూరో, మే 22 (నమస్తే తెలంగాణ): సెల్‌ఫోన్ స్నాచింగ్‌లు, దొంగతనాలకు పాల్పడుతున్న ఒక ముఠాను నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మీపెరుమాళ్ కథనం ప్రకారం.. నేరేడ్‌మెట్‌కు చెందిన కాటేకల రోహన్ రాజ్, సికింద్రాబాద్‌కు చెందిన వివైన్ రాజ్, మరో నాలుగు బాలురు, ఇతర టీనేజర్లు స్నేహితులు. వీళ్లంతా చెడుకు బానిసయ్యారు. ఈ నెల 7, 8వ తేదీల్లో సెల్‌ఫోన్ల స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. దొంగిలించిన సొమ్మును యుజెన్ అలెక్స్, నర్పత్ సింగ్, శ్రీగిరి రాజ్‌కుమార్‌కు విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారంతో ముఠా నాయకులు, రిసీవర్లతో పాటు నలుగురు జువెనల్స్‌ను అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

భూగర్భ డ్రైనేజీ పనులు పరిశీలన

భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న వైస్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్

ఘట్‌కేసర్,మే22: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ18వ వార్డులో కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను వైస్ పర్సన్ ముల్లిపావనీ జంగయ్య యాదవ్ బుధవారం పరిశీలించారు.పనులను త్వరగా పూర్తి చేసి డ్రైనేజీని వినియోగంలోకి తీసుకురావాలని ఆమె అధికారులను ఆదేశించారు.పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో జరుగుతున్న పనులను త్వరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.స్థానిక కౌన్సిలర్ రవీందర్,మున్సిపాలిటీ సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభచాటిన విద్యార్థులు

పతకాలు సాధించిన విద్యార్థులు

ఉప్పల్, మే 22 : గోవాలో ఆర్గనైజర్ సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన గోవా మెగా ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్-2024 టోర్నమెంట్‌లో హబ్సిగూడ విద్యార్థులు ప్రతిభను చాటారు. హబ్సిగూడకు చెందిన కేడీఆర్ బ్లిట్స్ టైక్వాండో అకాడమి విద్యార్థులు కట్టస్, కొమ్ముతే విభాగంలో 5 బంగారు పతకాలు, 3 సిల్వర్ మెడల్స్‌ను సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరాటే లెజెండ్, సినీహీరో సుమన్ హాజరై బహుమతులు అందజేశారు. సీనియర్ మాస్టర్ కెడీఆర్ బ్లిట్స్ టైక్వాండో అకాడమి పౌండర్ దయాకర్, సురేష్, మాస్టర్ వేణు, మాస్టర్ రాజు శిక్షణలో విద్యార్థులు పతకాలు సాధించడంపై అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఎస్‌రావునగర్ డివిజన్ ఏఎస్‌రావునగర్‌లో గ్లోబల్ నావిగేటర్స్ కన్‌స్ట్రక్షన్స్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిత్రంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, శివ తదితరులు –చర్లపల్లి, మే 22

గోకుల్ ప్లాట్స్‌కు చెందిన బీఆర్ఎస్ నేతలతో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

విజయం మనదే : ఎమ్మెల్యే

మియాపూర్ , మే 22 : చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని గెలుపుకోసం పార్టీ శ్రేణులు చేసిన కృషి అమోఘమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. తొలి సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి , పార్టీ శ్రేణు ల కష్టం వెరసి ఎన్నికల్లో తమదే విజయమన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌కు చెందిన బీఆర్ఎస్ నేతలు, పార్టీ శ్రేణులు బుధవారం ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజకీయంగా ఎన్నో మార్పులు, చేర్పులు జరిగినా గులాబీ శ్రేణులు ఏమాత్రం స్థైర్యం కోల్పోకుండా నిజమైన సైనికుల్లా ఎన్నికల్లో పనిచేశారన్నారు. పార్టీకి కార్యకర్తలే బలమని వారికృషి వల్లే త నకు మూడు పర్యాయాలు అఖండ మెజార్టీ వచ్చిందని అన్నారు. నియోజకవర్గంలో పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడు అండగా నిలుస్తానని, కంటికి రెప్పలా కాపాడుకుంటూ పార్టీని మరింత పరిపుష్టం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముమ్ముందు ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు ఈ స్ఫూర్తిని చాటాలని పి లుపునిచ్చారు.

కార్యక్రమంలో సంజీవరెడ్డి, ప్రకాశ్ రెడ్డి, దుర్గారావు , సుబ్బారావు , రాంమోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్ రావు, వసంత్, అశోక్ , రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 22 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో బుధవారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) ఈ కింది విధంగా ఉన్నాయి.టమాట కిలో రూ.22, వంకా య 23, బెండకాయ 40, పచ్చిమిర్చి 50, బజ్జి మిర్చి 53, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజి 15, ఫ్రెంచ్ బీన్స్ 105, క్యారెట్ 40, కాలీఫ్లవర్ 23, దొండ 28, చిక్కుడు 70, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 19, క్యాప్సికం 45, ఆలుగడ్డ 32, కీరా 18, దోసకాయ 23, సొరకాయ 11, పొట్లకాయ (1) 18, కందగడ్డ 70, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 24, మామిడికాయ (1) 10 నుంచి 15, అరటికాయ (1) 8 నుంచి 9, చామగడ్డ 45, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 28, గుమ్మడికాయ 35, నిమ్మకాయలు(12) 65 నుంచి 75, మునగకాయ(1) 4 నుంచి 5, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 180, వెల్లుల్లి 240, చింతపండు 120, పండుమిర్చి 80 గా ఉన్నాయి.

యువకుడు అదృశ్యం

మహమ్మద్ ఫజలుద్దీన్ (ఫైల్

శేరిలింగంపల్లి, మే 22 : ఇంటి నుంచి ఆఫీస్‌కు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ...చాంద్రాయణగుట్ట ఫలక్‌నుమా ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఫజలుద్దీన్ నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ వేవ్‌రాక్ ఐటీ పార్కు బిల్డింగ్‌లోని బిర్లా సాఫ్ట్‌వేర్ కంపెనీలో సీసీటీవీ సర్వీస్ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్నా